పెరియార్ మార్గం అనుసరణీయం

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు

విశాలాంధ్ర-తిరుపతి: పెరియార్ జయంతి ఉత్సవాలలో భాగంగా తిరుపతి బైరాగపట్టేడ గందమనేని శివయ్య భవన్ (సిపిఐ ఆఫీసులో) బిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు బి నాగభూషణం అధ్యక్షతన, ప్రముఖ సంఘసంస్కర్త, హేతువాది, పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి సభ జరిగింది. ఆ సభకు ముఖ్య అతిథిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరవది సుబ్బారావు హాజరైనారు. పెరియార్ నాయక్ 145వ జయంతి సభలో మాట్లాడుతూ పెరియార్ కాలములో సంఘసంస్కర్తగా ఆయన అహర్నిశలు దేశంలో ఉన్నపేద వర్గాల కోసం, మహిళల కోసం, నిరంతరం శ్రమించిన గొప్ప విప్లవవాది మానవతావాది అని ఆయన కొనియాడారు. ప్రస్తుతం దేశంలో బిజెపి, ఇటు రాష్ట్రంలో, వైఎస్ పరిపాలనలో కనీసం దళితులకు, బీసీలకు, మహిళలకు , మాట్లాడుకునే స్వేచ్ఛ లేకుండా పోయింది. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంలో ఉన్న ఏ ఒక్క ఆర్టికల్ లో ఉన్న చట్టాలనుకూడా అమలు చేయడంలో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం, రెండుకూడా విఫలమయ్యాయి, ఈరోజు దేశంలో మేధావులకు పెద్దపీట వేయాల్సిన ప్రభుత్వాలు, మాట్లాడిన ప్రతి ఒక్కరిని జైల్లో పెట్టే కార్యక్రమం ప్రభుత్వాలు తీసుకుంటున్నాయి, అందులో భాగంగానే ఈరోజు అనేకమంది మేధావులు జైల్లో మగ్గుతున్నారు, అని ఆయన ఆవేదన చెందారు, పెరియార్ అనేక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన కృషి మాత్రం పలించలేదు. పెరియార్ రామస్వామి నాయకర్ దేశములో వేదాలలో ఉన్నది అంతా కూడా ఉట్టి బూటకం అని ఆయన హేతువాద భావాజాలాన్ని దేశం మొత్తం విస్తరింప చేయాలని అందులో ముఖ్యముగా విష్ణతను తరిమికోట్టాలని అందుకోసం వైగో ఉద్యమం చేపట్టడం జరిగింది. అప్పుడే ఆయన ఉద్యమానికి రక్షణగా అనేకమంది సంఘసంస్కర్తలు వెన్నుదన్నుగా నిలబడ్డారు. అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా ఆయన్ను కలిసి ఆ ఉద్యమానికి సంఘీభావం తెలియజేశారు. అప్పుడే గాంధీ కూడా ఆ ఉద్యమం పట్ల స్పందించి అభినందనలు తెలియజేశారు. మహిళలకు రక్షణ కోసం నిలబడిన పెరియార్ ఈరోజు మహిళకు దేశంలో గౌరవం దక్కింది అంటే అది పెరియార్ యొక్క స్ఫూర్తి మాత్రమే. కానీ ఈరోజు మన రాష్ట్రంలో దేశంలో ఎక్కడ చూసినా మహిళ చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు, విపలమైనాయి ,మహిళలకు రక్షణ లేకుండా చేస్తున్న ప్రభుత్వ వాళ్లను ఎండగట్టాల్సిన అవసరం ఈనాడు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల మీద ముఖ్యంగా మహిళల మీద ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు రాష్ట్రంలో జరుగుతున్న సమస్యల మీద ఆనాటి సంఘసంస్కర్తల ఆలోచనలను ప్రజల్లేకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన ప్రజా సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఆర్.పి.ఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ పెరియార్ సాధించిన విజయాలు దేశంలో దళితులకు రక్షణ కరువైంది ఇది బ్రాహ్మణవాద కుట్ర ఫలితమే తప్ప మరొకటి కాదు ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ బ్రాహ్మణవాద భావజాలంలో మొత్తం ఒక తప్పులు తడక అని మనుధర్మ శాస్త్రాన్ని బహిరంగంగా తగలబెట్టాడు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పి గురప్ప రిటైర్డ్ జడ్జి మాట్లాడుతూ ఈరోజు దేశంలో అగ్రకులాల ఆధిపత్యం లోకి దేశ ప్రజలు వెళ్లిపోయారు మరల దేశంలో బ్రాహ్మణవాద భావజాలాన్ని తీసుకురావడానికి రాజ్యాంగంలో ఉన్న లౌకికవాదాన్ని తీసివేయడం జరిగింది అని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు జి ధన శేఖర్, ఎస్సీ ఎస్టీ హెల్పర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే ప్రసాద్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు, పజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, హేతువాది జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, సామాజిక కార్యకర్త గుంటూరు లక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు జయచంద్ర, పీ గిరి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, పరమేశ్వరరావు బ్యాంక్ ఉద్యోగి రిటైర్డ్, జయచంద్ర డిఎస్పి తిరుపతి జిల్లా అధ్యక్షులు,సాహిత్య ప్రవంతి తిరుపతి జిల్లా కన్వీనర్ వెంకటరమణ,మహిళా సమైక్య నగర అధ్యక్షులు చిన్న రత్నమ్మ, మహిళా సమైక్య నగర కార్యదర్శి మంజుల, మహిళా సంఘం నాయకులు, విజయ. ప్రమీల, డిహెచ్పిఎస్ కార్యకర్తలు దళిత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేశారు.

మోహినీ అలంకారంలో జగన్మోహనాకారుడు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

నావల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్ ద్వారా స్థిరత్వం

విషపూరితం నుండి రక్షణ అందిస్తుంది : ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ నరసింహా

విశాలాంధ్ర - రామచంద్రాపురం : నావల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్ ద్వారా స్థిరత్వం విషపూరితము నుండి రక్షణ అందిస్తుందని ప్రొఫెసర్ నాగరాజు, డాక్టర్ నరసింహ గొల్ల తెలిపారు. శుక్రవారం మండలంలోని వెంకట్రామాపురం వద్ద ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మాశీ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ సెల్ జెఎన్‌టియు, సెవెన్ హిల్స్ ఫార్మాశీ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న 5 వ రోజు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ప్రొఫెసర్ నాగరాజు మాట్లాడుతూ నావల్ డ్రగ్ డెలివరీ సిస్టమ్ స్థిరత్వం విషపూరితమైన పదార్థాల నుండి మానవ పోషకాలను రక్షించుకోవచ్చని తెలిపారు. అనంతరం డాక్టర్ నరసింహ గొల్ల మాట్లాడుతూ నానో టెక్నాలజీ ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ చికిత్స పద్ధతిలో మార్పులు చేయడానికి దోహద పడుతుందనిముఖ్యంగా క్యాన్సర్ హెచ్ఐవి విధానంలో పెనుమార్పులు సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిరంజన్ బాబు, ఉపాధ్యాయులు సుమలత విద్యార్థులు పాల్గొన్నారు.

నేతాజీ రోడ్ చవితి వేడుకల్లో మేయర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: సంప్రదాయ, జాతీయ పర్వదినాల్లో పేదలకు అన్నదానం చేయడం మహా పుణ్యం అని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష యాదవ్ అన్నారు. నేతాజీ రోడ్ లో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహం వద్ద శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మేయర్ డాక్టర్ శిరీష, బీజేపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథ్ రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా నేతాజీ రోడ్ స్థానికులు మేయర్ డాక్టర్ శిరీషకు పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు, యాత్రికులకు అతిథులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఏడు రోజులు ఘనంగా నిర్వహిస్తున్న చవితి వేడుకలు 5వ రోజు నేతాజీ రోడ్ స్థానికులు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమం లో నేతాజీ రోడ్డు స్థానికులు, బిజెపి నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, అక్కిపల్లి మునికృష్ణయాదవ్, తోండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కర్నాలవిధి యూత్ సభ్యులు దీపక్ యాదవ్, ఈశ్వర్, సురేంద్ర, హేమంత్, సాయి కళ్యాణ్, యువరాజ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వాహనం బేరర్లు, మేళం సిబ్బందికి పంచెలు పంపిణీ

విశాలాంధ్ర- తిరుమల కల్చర్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న వాహనం బేరర్లు, మేళం సిబ్బందికి శుక్రవారం తమిళనాడుకు చెందిన దాత తంగదొరై అనే భక్తుడు రూ.2 లక్షలు విలువైన 120 పంచెలను బహుమానంగా అందించారు. ఉదయం పల్లకీ ఉత్సవం అనంతరం వైభవోత్సవ మండపంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి చేతులమీదుగా దాత ఈ పంచెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల వసతుల పెంపుకు శ్రీసిటీ పరిశ్రమల చేయూత

టీ హెచ్‌కె పరిశ్రమచే డెస్క్ టాప్ కంప్యూటర్లు, పోడియంల వితరణ

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ పరిసర ప్రాంతాల ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన, అధునాతన విద్యను అందించే ప్రయత్నంలో విద్యా వసతుల పెంపుకు స్థానిక పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ విశేష చొరవ చూపుతోంది. ఇందులో భాగంగా శ్రీసిటీలోని టీ హెచ్ కె, హంటర్ డగ్లస్ పరిశ్రమలు ప్రభుత్వ విద్యా సంస్థలకు డెస్క్ టాప్ కంప్యూటర్లు, పోడియంలు, స్మార్ట్ డిస్‌ప్లే బోర్డులు, ప్రింటర్లు వితరణ ఇచ్చింది. శుక్రవారం నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 25 లక్షలు విలువ గల 30 డెస్క్ టాప్ కంప్యూటర్లు, 25 పోడియంలును టీ హెచ్ కె కంపెనీ వితరణగా అందచేసింది. కంపెనీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మకాటో సాడో ఇక్కడ కంప్యూటర్ ల్యాబ్ ను లాంఛనంగా ప్రారంభించి, తమ సీఎస్సార్ నిధులతో విద్యా సంస్థల బలోపేతానికి మరింతగా కృషి చేస్తామని చెప్పారు. టీ హెచ్ కె పరిశ్రమ విరాళం పట్ల ధన్యవాదాలు తెలిపిన విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి, తమపై ప్రత్యేక శ్రద్ధతో విద్యా పరికరాలు సాయం అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విరాళమిచ్చిన విద్యా పరికరాలు తమ విద్యార్థులకు, అధ్యాపకులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. పరిశ్రమ సీఎస్సార్ నిధులతో తమకు వసతుల కల్పనకు కీలక పాత్ర పోషించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థల మధ్య అంతరాన్ని తొలిగించడంలో శ్రీసిటీ పాత్ర, నిబద్ధత ప్రశంసనీయమని కొనియాడారు. ఇలాగే వారం క్రితం హంటర్ డగ్లస్ పరిశ్రమ పరిసర నాలుగు ప్రభుత్వ విద్యాలయాలకు సుమారు 6.5 లక్షల రూపాయల విలువైన స్మార్ట్ డిస్‌ప్లే బోర్డులు, ప్రింటర్లును వితరణ ఇచ్చింది. తడ బాలుర, బాలికల హైస్కూళ్లతో పాటు సూళూరు పేట, సత్యవేడు జూనియర్ కళాశాలకు స్మార్ట్ బోర్డులను, ఇరుగుళం, మాదనపాలెం, సత్యవేడు జూనియర్ కళాశాలకు ప్రింటర్లను పంపిణీ చేశారు. హంటర్ డగ్లస్ ఫ్యాక్టరీ హెడ్ తమిలళగన్ ఆయా స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లకు స్మార్ట్ బోర్డులను అందచేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ విద్యా సంస్థలకు టీ హెచ్ కె, హంటర్ డగ్లస్ పరిశ్రమల సహకారాన్ని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో అభినందించారు. శ్రీసిటీ ఫౌండేషన్ కార్యకలాపాల్లో విద్య ఒక ప్రధాన అంశం అన్న ఆయన, తమ సీఎస్సార్ కార్యక్రమాలలో పరిశ్రమలతో కలసి పరిసర ప్రభుత్వ విద్యా సంస్థల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుతో వైసీపీ అంతం

టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ అసనాపురం వెంకటేష్

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో వైసీపీ అంతం ప్రారంభమైందని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ అసనాపురం వెంకటేష్ అన్నారు. గూడూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు అసనాపురం వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఆధారాలు లేకుండా నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయడం చాలా హేయమైన చర్య అన్నారు. ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని 6 క్లస్టర్లుగా విభజించి కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఒక్కో క్లస్టర్ కి 559 కోట్ల 34 లక్షలు లెక్కన 3,350 కోట్ల ఖర్చుపెట్టి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. దేశంలో నంబర్ వన్ కంపెనీ అయిన సిమెన్స్ కంపెనీ వారిని బ్రతిమిలాడి ఆంధ్రరాష్ట్ర యువత కోసం మన రాష్ట్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో పెద్ద పెద్ద మిషన్స్, రోబోటిక్ టెక్నాలజీ, హార్డ్వేర్, సాఫ్ట్వేర్ రంగాలకి సంబందించిన కంప్యూటర్లు ఏర్పాటు చేశారని అవి ఇప్పటికీ అక్కడే ఉన్నాయని వైసీపీ నాయకులు కళ్లు లేని కబోదులు వెళ్తే అవి పనిచేసే శబ్దాలు అయిన వినొచ్చని ఎద్దేవా చేశారు. మన యువత భవిష్యత్ కోసం చవుతున్న, చదువుకున్న విద్యార్థులలో నైపుణ్యాభిరుద్ధి పెంపొందించడం కోసం బాబు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో ఏదైతో సీమెన్స్ కంపెనీకి డబ్బులు ఇచ్చారని చెపుతున్నారో ఆ కంపెనీ మాజీ ఎండీ సుమన్ బోస్ మీడియా ముందుకు వచ్చి మా దగ్గర ఆడిట్ రిపోర్ట్ కూడా ఉందని చెప్పినా కంపెనీ యాజమాన్యం వద్దకు సీఐడీ అధికారులు వెళ్లకుండా జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తుండడం బట్టే ఇది కక్ష పూరితంగా చేయించారని అర్థమవుతోందన్నారు. జగన్మోహన్ రెడ్డి 16 నెలలు అవినీతి కేసులో జైల్లో ఉండటంతో చంద్రబాబు నాయుడుకి కూడా అవినీతి మరక అంటించాలనే దురుద్దేశంతోనే ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఆధారాలు లేకపోయినా కేసు కట్టి జైల్లో పెట్టించారన్నారు. సీఐడీ అధికారులు అవినీతి జరిగిందని అంటున్నా 371 కోట్ల గురించి అచ్చెన్నాయుడు మీడియా సమావేశం పెట్టి ఆ డబ్బులు మా అకౌంట్లలోకి కానీ, మా బంధువుల, సన్నిహితుల అకౌంట్లులోకి గాని వచ్చినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటామని, నిరూపించలేకపోతే మీరు తప్పు ఒప్పుకొని క్షమాపణ కోరుకుంటారా అని సవాలు విసిరితే దాని గురించి జగన్మోహన్ రెడ్డి అండ్ కో ఇప్పటికి స్పదించలేకపోవడం ఏంటో అర్థం కావడంలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ని, అభివృద్ధిని గాలికి వదిలి చంద్రబాబు నాయుడుని ఎలా జైల్లో పెట్టించాలి, నారా లోకేష్ ని ఎలా ఇరికించాలి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల పై ఏ కేసులు పెట్టించాలనే ఆలోచించడం లాంటి వికృత చేష్టలు చూస్తుంటే ఇటువంటి సైకో ముఖ్యమంత్రి పరిపాలనలో ఉన్నామా అని ప్రజలు బాధపడుతున్నారన్నారు. మీరు ఎన్ని కుట్రలు , కుటంత్రాలు చేసినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వచ్చి, ఎన్నికల్లో గెలిచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, దావూద్, శంకర్, ధనుష్, విక్రమ్, జయ, శివ తదితరులు పాల్గొన్నారు.

గ్యాలరీలలో ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఛైర్మన్, ఈఓ

- భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు - శ్రీవారి సేవకులు సీనియర్ అధికారుల పర్యవేక్షణ

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్ర వారం నాటి గరుడ వాహన సేవను దర్శించేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు గ్యాలరీల్లో వేచి ఉన్నారు. ఉదయానికల్లా గ్యాలరీలు భక్తులతో నిండాయి. ఉదయం 5 గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభమైంది. మాడవీధుల్లో గల 200కు పైగా గ్యాలరీల్లో దాదాపు 2 లక్షల మంది భక్తులు కూర్చునే అవకాశముంది. భక్తుల కోసం ఉదయం 5 నుండి నిరంతరాయంగా టీ, కాఫీలు అల్పాహారాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి గ్యాలరీలను పరిశీలించి భక్తులకు అందజేస్తున్న అన్నప్రసాదాలు, తాగునీరు, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలపై భక్తులతో ముచ్చటించారు. టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గరుడ సేవను చూడటానికి తిరుమల నాలుగుమాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలసి పరిశీలించినట్టు తెలిపారు. గ్యాలరీలలో వేచి ఉండే ప్రతి భక్తుడికీ గరుడ వాహనంపై ఉన్న శ్రీ మలయప్ప స్వామివారి దర్శనం చేయించిన తరువాతే స్వామివారు ఆలయానికి వేంచేస్తారని తెలిపారు. ఇప్పటికే గ్యాలరీల్లో లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు లాంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. తాను చాలామందితో మాట్లాడానని, అందరూ టీటీడీ ఏర్పాట్లపై సంతృప్తి, సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలుగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని వివరించారు. నాలుగు మాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు తెల్లవారుజాము నుంచి అంకితభావంతో, భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల నిస్వార్థసేవలను టీటీడీ ఛైర్మన్, ఈవో కొనియాడారు. దాదాపు 1500 మంది శ్రీవారి సేవకులు ఆహారపొట్లాల ప్యాకింగ్, గ్యాలరీలలో అన్నప్రసాదాల వితరణ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తాగునీటి పంపిణీ తదితర సేవలందించారు. టీటీడీ జెఈవో వీరబ్రహ్మం ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎఫ్ఏసీఏవో బాలాజి, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించేందుకు విధులు అప్పగించిన సీనియర్ అధికారులను టీటీడీ ఛైర్మన్, ఈవో అభినందించారు.

స్కిల్ కుంబకోణం కేసులో ఏసీబీ కోర్ట్ ,హైకోర్టు ఉత్తర్వులు సమర్ధనీయం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ను ఏపీ హైకోర్టు కొట్టివేస్తూ,ఏపీ సిఐడికి 2 రోజుల కస్టడీ ఇవ్వాలంటూ విజయవాడ ఏసీబీ కోర్ట్ శుక్రవారం వెలువరించిన ఉత్తర్వులు సమర్ధనీయమని తిరుపతి జిల్లా వైయస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు టి. మునిబాల సుబ్రమణ్యం(దొరబాబు) అన్నారు. చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కుంబకోణం కేసులో 37వ నిందితుడు. తన మీద నమోదైన యఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని,అలాగే విజయవాడ ఏసీబీ కోర్టు తనకు విధించిన రిమాండును రద్దుచేయాలంటూ చంద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలుచేయగా ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు దీన్ని శుక్రవారం కొట్టివేసింది. ఈ కేసులో ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నందునే కోర్టు రెండు రోజుల కస్టడీకి అనుమతిచ్చిందని అన్నారు. కానీ కొందరు తెలుగుదేశం పార్టీ నేతలు న్యాయస్థానాలను విమర్శించడం విడ్డూరమని దొరబాబు ఆందోళన చెందారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు ఫేర్‌వెల్ పార్టీని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలికారు. 35వ కళాశాల వార్షికోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ 2022 -23 సంవత్సరం లో కళాశాలలో జరిగిన వివిధ అభివృద్ధి అంశాలకు సంబంధించిన వార్షిక నివేదికను సమర్పించారు. అబ్దుల్ కలాం లాగా జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవాలని తన సందేశం అందించారు. అతిథిగా విచ్చేసిన డాక్టర్ సి సుకుమార్ రెడ్డి విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవిస్తూ జీవితంలో ఓటమి లేకుండా ముందుకు వెళ్లడమే సక్సెస్ అని తెలియజేశారు. మరో అతిధి డాక్టర్ మురళి విద్యార్థులు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఇంకో అతిధి డాక్టర్ సుబ్బరాయుడు విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని సూచించారు. ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి గేబ్రియల్ మాట్లాడుతూ సరైన ఆలోచనతో ముందుకెళ్తే జీవితంలో అనుకున్నది సాధించవచ్చు అని తెలియజేశారు. వక్తల ప్రసంగాల అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. తదుపరి అతిథులను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక బృందం శాలువతో సత్కరించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

ఘనంగా కోటా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా భర్త కోటా చంద్రబాబు జన్మదిన వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. కోటా చంద్రబాబుకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కోటా చంద్రబాబు ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు. చంద్రబాబు జన్మదినం పురస్కరించుకుని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, నాయకులు నిలీష్ కుమార్, ముదుసు గణేష్ ,వెంకట రమణ యాదవ్, మూర్తి గారి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతం.. శ్రీ కల్యాణ వెంకన్న గరుడోత్సవం

గరుడునిపై కొలువుదీరి భక్తులకు అభయమిచ్చిన శ్రీవారు

గరుడోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

తిరుపతి పరిసరల నుంచి భారీగా తరలి వచ్చిన శ్రీవారి భక్తులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వేద పండితుల మంత్రాలు, భక్తుల గోవింద నామాలు , మంగళ వాయిద్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, దేవతా మూర్తుల కళా రూపాలతో తుమ్మలగుంట క్షేత్రం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గరుడోత్సవం వైభవోపేతంగా సాగింది. తిరుమలకు వెళ్లి శ్రీవారి గరుడోత్సవంను తిలకించలేని భక్తాదులు అందరూ తుమ్మలగుంటకు తరలి వస్తుంటారు. ఈ క్రమంలో సాయంత్రం 4 గంటల నుంచే చుట్టు ప్రక్కల ప్రాంతాలు, పక్క మండలాల నుంచి భక్తులు తుమ్మలగుంటకు అధికంగా తరలివచ్చారు. పట్టువస్త్రాలు, స్వర్ణ ఆభరణాలు, విశేష పుష్పాల అలంకరణతో ముస్తాబైన కల్యాణ వెంకన్న గరుడునిపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు. వాహన సేవ ముందు కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతకు ముందు ఉదయం స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ఆ తర్వాత ఉదయం 7 గంటలకు కల్యాణ వెంకటేశ్వర స్వామి మోహినీ అవతారంలో పల్లకీపై భక్తులకు దర్శనమిచ్చారు. చిరు జల్లులతో వరుణుడు స్వాగతం గరుడ వాహనదారుడైన శ్రీ మలయప్ప స్వామి అలంకార మండపం నుంచి బయటకు రాగానే వరుణ దేవుడు చిరు జల్లులతో స్వాగతం పలికారు. వాహనం మొదలయ్యే సరికి వర్షం రావడంతో భక్తులు గోవింద గోవింద అంటూ ఆనందంతో స్వామి వారిని కీర్తించారు. గరుడోత్సవంలో జిల్లా కలెక్టర్ శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి గరుడ వాహన సేవలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించారు. ఇస్కాన్ ప్రతినిధులు ఆలయం వద్దకు చేరుకుని సారె సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారికి సారె సమర్పణ శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడసేవ ప్రారంభానికి ముందు తిరుపతి రూరల్, రామచంద్రాపురం మండలాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీవారికి సారె తెచ్చారు. సుమారు వెయ్యి మంది గ్రామస్తులు పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, పువ్వులు, పండ్లు తీసుకు వచ్చి స్వామి వారికి సమర్పించారు. మోహినీ అవతారంలో నిత్య కళ్యాణ శోభితుడు తుమ్మలగుంటలో నిత్య కళ్యాణ శోభితుడు.. నిఖిల లోకేశుడైన శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మాండ నాయకుని ఉత్సవాలలో అయిదో రోజు శుక్రవారం ఉదయం స్వామి వారు మోహినీ అవతారంలో పల్లకీపై దర్శనమిచ్చారు. ఈ వాహనంకు వున్న ప్రత్యేకత ఏమంటే మోహినీ అవతారం లో వున్న స్వామి భక్తులను ఆకట్టుకునేలా వివిధ రకాల ఆభరణాలు ధరించి.. కుడి చేతిలో చిలుకను పట్టుకుని.. ముందు ఏర్పాటు చేసిన అద్దంలో ముఖాన్ని చూస్తూ వుంటారు. స్వామి వారి పల్లకీ సేవలో భక్తులు తరించి పునీతులయ్యారు.

ప్రైవేటు స్కూళ్ల ఉపాధ్యాయులకు ఆరోగ్య బీమా



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం నైస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ మోహన్ నిర్వహించారుతిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని ఇంతవరకు ఏ ప్రైవేట్ స్కూళ్లలో ఆరోగ్య భీమాను నిర్వహించలేదు మొట్టమొదటగా వరదయ్య పాలెం నైస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఈ బీమాను స్కూల్లో నిధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కు, మరియు వ్యాన్ డ్రైవర్లకు,ఒక సంవత్సరం ఆరోగ్య బీమా నిర్వహించారు నైస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ మోహన్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కు మరియు వ్యాన్ డ్రైవర్ కు ఒక సంవత్సరం ఆరోగ్య భీమాను వాళ్లకు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది అంతేకాకుండా వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని ఈ ఆరోగ్య భీమాను వాళ్లకి ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ఆరోగ్య భీమాను అందుకున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు వ్యాన్ డ్రైవర్లు, ఆ యమ్ములు నైస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మోహన్ గారి ని అభినందించారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్

విశాలాంధ్ర దినపత్రిక

9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.

సెల్: 94909 52129

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

బంగారు పెద్ద శేష వాహనంపై విహరిస్తున్న పార్వతీపుత్రుడు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం చిన్న శేష వాహన సేవ, మరియు శత కలిశాల తో శివాలయం నుండి కోలాటాలు, కేరళ వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు, నడుమ ఊరేగింపుగా కాణిపాకం మాడ వీధుల గుండా సిద్ధి బుద్ధి వరసిద్ధి వినాయక స్వామి చిన్న శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి అన్వేటి మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించిన బంగారు పెద్దశేష వాహనము ఉంచి వేద పండితుల మంత్ర ఘోష నడుమ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు కర్పూర హారతులతో స్వామివారికి మ్రొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమానికి ఉభయదారులుగా కాణిపాకం, కాకర్ల వారి పల్లి, వడ్రాంపల్లి, మిట్ట ఇండ్లు, కొత్తపల్లి, ఆడప గుండ్లపల్లి, బొమ్మసముద్రం, తిమ్మాజి పల్లి, తిరువనంపల్లి, చిగరపల్లి, నగరం పల్లె గ్రామాల కమ్మ వంశస్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆస్థాన మండపం నందు సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు, ఈ ఈ వెంకటనారాయణ ఏఈఓలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, హేమమాలిని,మాజీ ఆలయ చైర్మన్ మణి నాయుడు, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు మరియు అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భవ పథకాన్ని సద్వినియోగం చేసుకొండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: పేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్భవ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం సీహెచ్సీ లో సూపరెంటెండెంట్ డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆయుష్మాన్భవ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడు తున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించడాని ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఆయుష్మాన్ భవ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ బీపీ, షుగర్, వంటి వ్యాధులకు ప్రాథమిక చికిత్సతో పాటు ఉచితంగా మందులు పొందవచ్చన్నారు. అలాగే జగనన్న మహాభాగ్యం అన్ననినాదంతో ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీలో దాదాపు 90 శాతం వ్యాధులకు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహనమురళీ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పరంధర్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆమీద్, లోకనాథనాయుడు, పద్మనాభశెట్టి, డాక్టర్ శ్రుతిబార్గవి.డాక్టర్ మురళీ, డాక్టర్ శ్రుతివాణి, పలువురు పాల్గొన్నారు.

అండర్ 14 స్కూల్ గేమ్స్‌లో వాణీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వి.కోట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో గత వారం రోజులుగా జరుగుతున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జిఎఫ్ఐ) మండల స్థాయి అండర్ 14 బాలుర విభాగం వాలీబాల్ పోటీలలో స్థానిక వాణి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందారు. అలాగే అండర్ 17 బాలుర విభాగం బాల్ బ్యాడ్మింటన్‌లో సైతం మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులను వాణి పాఠశాల కరస్పాండెంట్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కూడా చాలా అవసరమని తెలియజేశారు. ఏ విద్యార్థిలో ఏ ప్రతిభ ఉందో దాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తు ఉపయోగపడేలా చేసేందుకు ఉపయోగం ఉంటుందన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి:ఎంపిపి

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎంపీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రవేశపెట్టిన నాడు-నేను పథకం ద్వారా మంజూరైన పాఠశాలల పనులను అక్టోబర్ ఆఖరిలోపు పూర్తి చేయాలని, అలాగే ప్రభుత్వం పేదలకు అందించిన పక్కాగృహాలను సామూహిక గృహ ప్రవేశాలకు ముందే పూర్తి చేయాలని సంబంధింత అధికారిణిని ఆదేశించారు. అరులైన ప్రతి ఒక్కనికీ రైతుభరోసా అందేలా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి దృష్టికి తీసుకొచ్చిన విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి నివేదిక అందించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు ప్రతిష్టాత్మకంగా అందించనున్న అసైన్డుమెంట్ భూముల పంపిణీలో ఎలాంటి అవక తవకలు లేకుండా చూడాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ఎంపీడీవో మోహన మురళీ, ఎంఈవో విజయకుమార్, ఏపీవా జాహ్నవి. ఏపీఎం విజయకుమార్, ఆర్.డబ్ల్యూస్ ఏఈ గిరీష్ కుమార్. అంగన్వాడీ పర్యవేక్షకులు ఇందిరా, షామిని అగ్రికల్చర్ ఏవో హేమలత,పలువురు అధికారులు పాల్గొన్నారు.

బీకేఎంయూ జిల్లా కార్యదర్శిగా ప్రభాకర్

విశాలాంధ్ర - గూడూరు : తిరుపతి జిల్లా బీకేఎంయూ ప్రధాన కార్యదర్శిగా సీహెచ్. ప్రభాకర్ ఎంపికయ్యారు. బీకేఎంయూ జిల్లా నిర్మాణ మహాసభలు కాళహస్తి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీకి ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ ప్రభాకర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తామన్నారు. సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే. నారాయణ, ఎంబేటి చంద్రయ్య బీకేఎంయూ జిల్లా కార్యదర్శిగా ఎంపికైన సీహెచ్. ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

18 సంవత్సరాల పైబడిన వారికి తప్పనిసరిగా ఓటు హక్కు ఉండేలా చూడాలి

నూతన పోలింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలిస్తాం :కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజాస్వామ్యంలో ఓటు అతి ముఖ్యమైనదని18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల మార్పు నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి పలు అభ్యర్థనలు రావడం జరిగిందని వాటిని పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,నియోజక వర్గాలకు సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని కళాశాలలు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆ విధంగా సహకరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల విషయంలో జిల్లాలో 1737 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని పోలింగ్ కేంద్రాల మార్పుకు సంబంధించి 46 దరఖాస్తులు, స్థల మార్పుకు సంబంధించి 22, నూతన పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 27, తీసివేత లేదా కలపడానికి సంబంధించి 13 కూలింగ్ కేంద్రాల నుంచి దరఖాస్తులు రావడం జరిగిందని దీనికి సంబంధించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గంలో 261, నగిరి నియోజకవర్గంలో 226, జీడీ నెల్లూరు నియోజకవర్గంలో 255, చిత్తూరు నియోజకవర్గంలో 223, పూతలపట్టు నియోజకవర్గం లో 242, పలమనేరు నియోజకవర్గం లో 287, కుప్పం నియోజకవర్గంలో 243 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మార్పులు చేర్పులు గురించి త్వరలో నిర్ణయం తీసుకొనున్నట్లుగా తెలిపారు. కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఎస్సీ ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు అడగడం జరిగిందని ఇందుకోసం కొన్ని దరఖాస్తులు రావడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇంకా దరఖాస్తులు అప్లోడ్ చేసుకుని అవకాశం ఉంటుందని అన్నారు. 19వ తేదీ నాటికి దరఖాస్తు చేసుకున్న వాటికి సంబంధించి అప్డేషన్ ప్రస్తుతం లేదని త్వరలో రానున్నదని తెలిపారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ పోలింగ్ కేంద్రాల మార్పు, తీసివేత లేదా కలపడం కు సంబంధించి రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలపాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. రాజశేఖర్, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, ఎస్ డి సి భవాని, ఆర్డీవోలు రేణుక, సుజన, శివయ్య నాతోపాటు వివిధ మండలాలకు సంబంధించి తాసిల్దారులు పాల్గొన్నారు. సిపిఎం పార్టీ నుంచి గంగరాజు, సిపిఐ పార్టీ నుంచి నాగరాజన్, వైయస్సార్సీపి నుంచి ఉదయ్ కుమార్, మధు కుమార్, విజయకుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కమలాకర రెడ్డి, ధనంజయ రెడ్డి టిడిపి నుంచి బి ఎస్ రాజసింహులు, సురేంద్ర కుమార్, చిట్టిబాబు, రుద్రయ్య నాయుడు, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విశేషాలంకరణలో శ్రీ కోదండ రామస్వామి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:-పులిచెర్ల మండలం బందారు వారి పల్లె శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శుక్రవారం కోదండ రామస్వామికి విశేషాలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చనలు, పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదారులు లతీఫ్ కుటుంబ సభ్యులు వ్యవహరించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం హరిజనవాడ లో వున్న ఉన్నత ప్రాథమిక పాఠశాల ను ఎం ఈ ఓ 2 శివరత్నమ్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెను ప్రకారం వున్నవి మరియు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలని చెప్పారు.

వైభవంగా వినాయకుని నిమజ్జనాలు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలో వినాయక చవితి పండుగ ఉత్సవాలను పురస్కరించుకుని ఐదవ రోజైన శుక్రవారం వినాయక ప్రతిమల వద్ద భక్తాదులు కోలాహలంగా పూజలు నిర్వహించారు వేద పండితులు మంత్రోచ్ఛారణతో పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులు చల్లుకొని దప్పులు ,టపాకాయలు పేలుస్తూ కోలాహలంగా జరిపారు. భక్తాదులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి మొక్కలు తెలుసుకున్నారు. గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్లమాను చేపట్టి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు నిర్వాహకులు భక్తాదులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు కార్యక్రమంలో యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష తనిఖీ

విశాలాంధ్ర-పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాకాతోపు, పాతపేటలోని టీఎస్ అగ్రహారం సచివాలయ పరిధిలోగల గద్దూరు గ్రామం నందు అలాగే కాకా తోపులో సబ్ యూనిట్ అధికారి జయశంకర్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగినది. అనంతరం కాకా తోపు పరిధిలో ఈనెల 30వ తేదీ జరుగు మెడికల్ క్యాంపుకు అలాగే 17వ తేదీ జరుగు జరుగు మెడికల్ క్యాంపు లు జరుగును. కావున ప్రతి ఏఎన్ఎం తప్పనిసరిగా ప్రతి గృహాన్ని సందర్శించి ప్రతి ఒక్కరికి బిపి షుగరు యూరిన్ పరీక్షలు రక్త పరీక్షలు చేసి వాటి నివేదికలను అప్ లోడ్ చేయాలని వారికి సూచించడం జరిగినది. దీర్ఘకాలిక వ్యాధులు నరాలకు సంబంధించిన వ్యాధులు కంటికి సంబంధించిన వ్యాధులు క్షుణ్ణంగా పరీక్ష చేసి వారిని మెడికల్ క్యాంపునకు వచ్చు విధంగా స్లిప్పు ఇవ్వాలని సూచించారు. వ్యాధిగ్రస్తులు తప్పకుండా క్యాంపు జరుగు స్థలమునకు రిఫరెన్స్ స్లిప్పులను తప్పకుండా తీసుకుని రావాలని సూచించడం జరిగినది. ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలని అలాగే ఇంటి లోపల ఇంటి బయట మంచినీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని మలేరియా డెంగులేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుటలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వహించాలని ప్రజలకు సూచించడం జరిగినది. మెడికల్ క్యాంపునకు ఏదైనా సందేహాలు ఉంటే ఆరోగ్య సిబ్బందిని

తహసిల్దార్,ఎంపీడీవోలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-చౌడేపల్లె : చౌడేపల్లి మండల స్థాయిలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీస్ ఇతర కులాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహము ఏర్పాటుకు పుంగనూరు శాసనసభ్యులు,ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖమంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ చిత్తూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మి 13 లక్షలు నిధులు మంజూరు కొరకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనరుకి ఉత్తర్వులు పంపినట్లు తహసిల్దార్ ఎస్.మాధవ రాజు వారికి ఉత్తర్వులు పంపారు.శుక్రవారం జరిగిన డీలర్ల సమావేశంలో ఎస్.మాధవ రాజు ఈ విషయాన్ని వెల్లడించారు.ఇందులో భాగంగా తహసిల్దారును డీలర్స్ ఘనంగా సన్మానించారు.విగ్రహానికి సహకరించిన పుంగనూరు వైయస్సార్ పార్టీ ఇన్చార్జ్ పెద్దిరెడ్డి అన్న సహకారంతో జరిగిందని,విగ్రహానికి సహకరించిన ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మౌంటరింగ్ కమిటీ చైర్మన్ మండల ఎంపీపీ గాజుల రామ్మూర్తి,జడ్పిటిసి ఎన్.దామోదర్ రాజు,ఎంపీడీవో సుధాకర్ సాంఘిక సంక్షేమ శాఖ పుంగనూరు అధికారి నర్సింహులు,ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎంపీపీ మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లాజర్ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి,మిద్దింటి కిషోర్,డీలర్ రాధా,కురపతి శ్రీనివాసులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

స్విమ్స్- పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో

అతిథి ఉపన్యాసం విజయవంతం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు "అంకాలజి మరియు ఇతర ప్రాంతాలలో సమర్థవంతమైన నివారణ చికిత్స ఇంజనీరింగ్ రోగనిరోధక కణాల పాత్ర అనే అంశంపై 22.09.2023వ తేది శుక్రవారం సాయంత్రం 3.00 గంటలకు స్విమ్స్ శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు అతిథి ఉపన్యాసం విజయవంతంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డా.విజయ్ గోపాల్ రెడ్డి, స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్ శ్రీ పద్మావతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.ఉషా కళావత్, పాథాలజి విభాగాధిపతి డా.రుక్మాంగద గార్లు సంయుక్తంగా జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికా దేశానికి చెందిన యూనివర్శిటీ ఆఫ్ టెక్స్ స్ ఎం.డి. అండర్సన్ "క్యాన్సర్ సెంటర్ డా.విజయ్ గోపాల్ రెడ్డి అంకాలజి మరియు ఇతర ప్రాంతాలలో సమర్థవంతమైన నివారణ చికిత్సగా ఇంజనీరింగ్ రోగనిరోధక కణాల పాత్ర అనే అంశంపై వివరించారు.ఈ సందర్భంగా డా.విజయ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న రోజుల్లో క్యాన్సర్ నివారణలో ఇమ్యునో థెరపీ కీలక పాత్ర పోషించనుంది. ఈ దిశగా ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు విస్తృత స్థాయిలో సాగుతున్నాయి. ప్రస్తుతం కీమో థెరపీ, రేడియో థెరపీ, సర్జరీ ఈ మూడు ప్రక్రియలు క్యాన్సర్ చికిత్సకు అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఇమ్యునోథెరపీ అందుబాటులోకి రానుంది. క్యాన్సర్ సోకిన భాగంలో ఇంజనీర్డ్ అమ్యున్ సెల్స్ను ప్రవేశ పెట్టి క్యాన్సర్ కణాలను పూర్తిగా నిర్మూలించడంలో ఇమ్యునో థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్ కణాలను తొలగించి ఇంజనీర్డ్ ఇమ్యూన్ సెల్స్ ద్వారా క్యాన్సర్ నిర్మూలించే ప్రక్రియపై అధ్యయనం సాగుతోంది. ఈ నేపథ్యంలో వివిధ రకాల క్యాన్సర్లు, ఇతర వ్యాధులపై ఇంజనీర్డ్ ఇమ్యూన్ సెల్స్ పాత్ర అంశంపై ఈ రోజు వర్క్ షాప్ ఏర్పాటు) చేయడమైనది. రోగి శరీర భాగాలపై ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా క్యాన్సర్, ఇతర సంబంధిత వ్యాధులను నివారించడానికి దోహదపడే ఇమ్యునోథెరపీ అందుబాటులోకి రావడంతో క్యాన్సర్ వ్యాధికి సంబంధించి వైద్య రంగంలో క్రొత్త తలుపులు తెరచినట్టైంది.స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. వి కుమార్ డాక్టర్.విజయ్ గోపాల్ రెడ్డి కి జ్ఞాపికను అంద చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.శ్రీధర్ బాబు, డాక్టర్. కళావత్, డాక్టర్. నరేంద్ర, డాక్టర్. భార్గవి,డాక్టర్. మాణిలాల్, డాక్టర్. విజయలక్ష్మి, డాక్టర్. శాంతి, డాక్టర్. సుచిత్ర మరియు సర్జకల్, మెడికల్, అంకాలజి వైద్యులు, పాథలాజీ వైద్యులు స్విమ్స్ సిబ్బంది పాలుగోన్నారు.

బాబుకు సంఘీభావంగా రిలే నిరాహార దీక్షలు



విశాలాంధ్ర - కార్వేటి నగరం : బాబుతో నేను అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కార్వేటినగరం మండల నాయకులు పదో రోజున నిరసన కార్యక్రమం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చంగల్ యాదవ్ ఎస్సార్ పురం మండల పార్టీ అధ్యక్షులు గన్నమనేని జయశంకర్ నాయుడు లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏ తప్పు చేయలేదు దేశ ప్రజలందరికీ కూడా తెలుసునని పేర్కొన్నారు. సీఎం జగన్ రెడ్డి కుతంత్రాలు కుట్రలు చేసి జైలుకు పంపారని సామాన్యమైన ప్రజలకు కూడా తెలుసునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు,టిడిపి నాయకులురవి యాదవ్, రాజేందర్ రెడ్డి, జగన్నాథం, చందాని,, మోహన్, తిరుమల, కుమార్ స్వామి రాజు, దాసరి గణేష్, దాము, సోమశేఖర్ యాదవ్, ధనంజయ వర్మ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

విశాలాంధ్ర- వరదయ్య పాలెం : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంత వేలూరులో స్వచ్ఛత, పరిశుభ్రతకు, సంబంధించిన నినాదాలు చేశారు. భారత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంతవేలూరు ప్రధాన ఉపాధ్యాయులు మాధవయ్య మరియు సంతవేలూరు గ్రామపంచాయతీ కార్యదర్శి హబీబ్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు మరియు సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత, పరిశుభ్రతకు, సంబంధించిన నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహులు, హరినాథ్ రెడ్డి, లక్ష్మీప్రసాద్, మనోహర్, లీలా కృష్ణ, అమృత, ద్రాక్షాయిని, మరియు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో టిటిపి కార్యకర్త మృతి

విశాలాంధ్ర - పుంగనూరు:- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ స్కామ్ కేసులో నిన్నటి రోజున బెయిల్ రాలేదనే తీవ్ర ఆవేదనతో మండలంలోని చంద్రమాకులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఒంటిమిట్ట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త శ్రీనివాసులు నాయుడు గుండెపోటుతో మరణించడం జరిగిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కార్యకర్త మరణం గురించి తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సతీమణి చల్లా సుప్రియ రెడ్డి, సోదరి వీణారెడ్డి మృతుని ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. టీడీపీ కార్యకర్తలు మనోవేదనతో గుండెపోటుతో మరణిస్తున్నారన్నారు. మరణించిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని నారా చంద్రబాబు నాయుడు త్వరలో బయటకు రావడం జరుగుతుందని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

గంగమ్మ గుడికి యుపిఎస్ బ్యాటరీ వితరణ

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానానికి గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ గుడి పూజారి బాబు వీరి వద్దకు పట్టణానికి చెందిన ఢిల్లీ బాబు, వాసు, విజయ్ కుమార్ వీరు ముగ్గురు కలిసి శుక్రవారం ఉదయం గంగమ్మ దేవస్థానంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు యుపిఎస్ బ్యాటరీని వితరణగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు డిసిసి మాజీ అధ్యక్షులు సుధాకర్, బలిజ సంఘం అధ్యక్షులు పిజెసి బాబు హాజరైనారు. వారికి అర్చకులు బాబు గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జానకి, అరుణ్, శ్యామ్, కోటి, పుష్పాల వెంకటేశ్వర్లు, శ్రీధర్, డాక్టర్ జనార్దన్, రామ్ జయం, మురళీకృష్ణ, ప్రసాద్ రెడ్డి, హేమంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు.ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉభయ దారులుగా కోటపల్లికి చెందిన మురళీ మోహన్ దంపతులు వివరించారు .పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

పాత నేరస్థుడు అరెస్ట్

విశాలాంధ్ర- చిత్తూరు: పలు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉంటూ ఏడు సంవత్సరాలుగా పోలీసులు కనుగప్పి సంచరిస్తున్న పాత నేరస్తున్న చిత్తూరు క్రైమ్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈస్ట్ గోదావరి జిల్లా గోకవరం కు చెందిన తొండ మొగరాల అనే వ్యక్తి చిత్తూరు, మదనపల్లి, తిరుపతి, నెల్లూరు, తదితర ప్రాంతాల్లో చోరీ కేసుల్లో నిందితుడు. అయితే గత ఏడు సంవత్సరాల గా కోర్టు కు హాజరుకాకుండా పోలీసులకు దొరక్కుండా సంచరిస్తున్న తొండ మొగరాలను పట్టుకోవడానికి చిత్తూరు క్రైమ్ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో గోకవరం వద్ద ఉన్నట్లు గుర్తించి తొండ మోరాలను అరెస్ట్ చేసినట్లు చిత్తూరు క్రైమ్ సిఐ భాస్కర్ తెలిపారు. అనంతరం నిందితుని కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

విద్యార్థులు వద్ద పనిచేయిస్తే కఠిన చర్యలు: డిఈవో

విశాలాంధ్ర - బాలాయపల్లి : విద్యార్థులకు చదువు చెప్పాలి కానీ పిల్లలు చేత పనులు చేపించటం తగదని తిరుపతి జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్ పేర్కొన్నారు. మండలంలోని వెంగమాంబపురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తాగునీళు లేకపోతే ఆ నీళ్లు తెచ్చేందుకు ఆయా, మధ్యాహ్న భోజనం నిర్వాహరాలు చేత తెప్పించుకోవాలి అంతేకానీ విద్యార్థుల చేత ఎలా తెప్పిస్తారు. ఏమన్నా జరిగితే మీరు బాధ్యులవుతారు తెలుసా అని ఇన్ చార్జి ప్రధాన ఉపాధ్యాయుని పై మండిప డ్డారు. ఇప్పటివరకు పదవ తరగతి సిలబస్ ఎంతవరకు అయింది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 100శాతం ఉత్తీర్ణత చూపించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా యులు పదో తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అదనపు తరగతులు తీసుకొని 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. డిసెంబర్ నెలాకరికిల్లా సిలబస్ పూర్తి చేసి అప్పటినుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించు కుంటూ వెనక పడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఆయన వెంట మండల విద్యా శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

గరుడసేవకు స్విమ్స్ వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుమలలో ఈనెల 18వ తేది నుంచి జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన గరుడసేవ రోజు శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో స్వామి వారి భక్తుల కోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాలను స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ సందర్శించారు. నడకదారి భక్తులకు స్వయంగా స్విమ్స్ డైరెక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి సేవలు అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా స్విమ్స్ నుంచి వైద్యులను, పారామెడికల్, నర్సింగ్ సిబ్బందిని అలిపిరి మెట్ల మార్గంతో పాటు చంద్రగిరి దగ్గరున్న శ్రీవారిమెట్టు నడక మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ కు డెప్యుటేషన్ మీద పంపడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా 26వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు స్విమ్స్ నుండి వైద్య సిబ్బందిని రెండు షిఫ్టులలో ఉదయం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు 9 రోజుల పాటు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. తమ సిబ్బంది శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్‌లలో వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రామ్, ఆర్ఎంఓ డాక్టర్ వెంకట కోటిరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ వెంకట రమణ, అలోక్ సచన్, హనుమంతరావు, కార్డియాలజీ డాక్టర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన టిడిపి రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - వెంకటగిరి : నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో శుక్రవారం గంగోటి నాగేశ్వరరావు ఇంటి వద్ద ఉన్న పార్కులో రిలే నిరాహార దీక్షలు 10వ రోజు కొనసాగాయి. వెంకటగిరి రూరల్ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి మాట్లాడుతూ మళ్ళీ 2024 లో మన నారా చంద్రబాబునాయుడు గెలిపించుకుంటే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఏ ఎవిడెన్స్ లేకపోయినా అక్రమంగా అరెస్ట్ చేసి చంద్రబాబుని రిమాండ్‌కు పంపించి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, రూరల్ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, డక్కిలి మండల అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, కొండ్లపూడి రాఘవరెడ్డి, తిరుపతి పార్లమెంటు కార్యవర్గ కార్యదర్శి అవ్వారు సత్యనారాయణ, కలవాయి మండలం అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిపిఎస్ వద్దు.... ఓపిఎస్ఏ అమలు చేయాలి

నల్ల రిబ్బన్లతో ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఉపాధ్యాయులు, ఉద్యోగులు జిపిఎస్ వద్దు.... ఓపిఎస్ఏ అమలు చేయాలని కోరుతూ నల్ల రిబ్బన్లతో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. తెలుగు గంగా కాలినిలోని శ్రీ సరస్వతి బాయ్ మున్సిపల్ హై స్కూల్ సిపిఎస్ ఉపాధ్యాయులు అందరూ మాకు ఎటువంటి పరిస్థితుల్లో ఈ మాయదారి జిపిఎస్ వద్దు... మాకు ఓపిఎస్ఏ కావాలని, ప్రభుత్వాన్ని కోరుతూ నల్ల రిబ్బన్లతో తమ విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం మీద ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు ఈ మాయదారి జిపిఎస్ మాకు వద్దు అని ఎంత చెబుతున్నా కూడా ఈ ప్రభుత్వం జిపిఎస్ అని ముందుకు వెళ్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జిపిఎస్ లేకుండా ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసిపిఎస్ఈఏ శ్రీకాళహస్తి అధ్యక్షుడు వి.గంగయ్య, జిల్లా కార్యదర్శి పివి సుబ్బారెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు వెంకటాద్రి, గోపి, పావని, సరస్వతి పాల్గొన్నారు.

చంద్రబాబును అరెస్టు చేయడం అమానుషం:పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అమానుషమని పులివర్తి నాని అన్నారు. ఈ ఎపిసోడ్ మొత్తం సిఎం జగన్ కనుసన్నల్లోనే జరిగిందని ధ్వజమెత్తారు. శుక్రవారం బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివకోటీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరిలో జరిగిన రిలే నిరాహారదీక్షలో నియోజకవర్గంలోని రైతులు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న నాని మాట్లాడుతూ చంద్రబాబు ఫోటోలు, వీడియోలు జగన్‌కు పంపే బాధ్యతను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీసుకున్నారన్నారు. వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ఫోటోలు, వీడియోలు పంపిస్తూ నీచంగా వ్యవహరించడం, చంద్రబాబు అరెస్ట్, జైలుకు తరలింపు వీడియోలు చూస్తూ జగన్ శునకానందం పొందుతూ శాడిస్ట్ గా తయారయ్యారన్నారు. వైకాపా ప్రభుత్వానికి వైఎస్ జగన్ కు వ్యతిరేకంగా దీక్షా శిబిరంలో నినాదాలు హోరెత్తించారు. ఈ దీక్షా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర కార్యదర్శి హేమాంబరధరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, జెడ్పీటీసీ మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి, మాజీ సర్పంచ్ దుబాసి రామ్మూర్తి, గిరిధర్ రెడ్డి, అనార్కలి, సింగు సుధా, గ్యాస్ నాగరాజ రాయల్, పురుషోత్తం నాయుడు, మండలం లోక రాయల్, నాగరాజ నాయుడు,ఆకులు భాస్కర్ నాయుడు, జగన్మోహన్ నాయుడు, రైతు నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలకృష్ణను విమర్శిస్తే సహించం:నరసింహ యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ప్రజాసేవకు నీతి-నిజాయితీకి మారుపేరుగా నిలిచిన నందమూరి కుటుంబం నుంచి వచ్చిన బాలకృష్ణ పై అవాకులు, చవాకులు పేలితే వైసీపీ వాళ్ళను సహించబోమని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ హెచ్చరించారు. అవినీతికి మారుపేరు అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 2024 లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు వ్యతిరేకంగా తిరుపతి జిల్లాలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం టిడిపి నేత నరసింహ యాదవ్, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు యశ్వంత్ రెడ్డి, చంగయ్య తదితరులతో కలిసి తిరుపతి, శ్రీ కాళహస్తి, సత్యవేడులలో కొనసాగుతున్న దీక్ష శిబిరాలకు నరసింహ యాదవ్ చేరుకొని తెలుగు తమ్ముళ్లకు సంఘీభావం తెలిపారు. వారిలో నూతన ఉత్సాహాన్ని నింపి, తమ అధినేత చంద్రబాబు విడుదల అయ్యేంతవరకు దీక్షలను కొనసాగించాలని, వైకాపా విమర్శలను తిప్పుకొట్టాలని ఆయన సూచించారు. అడ్డ మార్గాలను ఎంచుకుంటూ టిడిపి పై బురద చల్లుతోందని నరసింహ యాదవ్ ఆరోపించారు. చంద్రబాబును ఎందుకు అక్రమంగా అరెస్ట్ చేశారో ప్రపంచానికి చెప్పలేక, దాటవేసే ధోరణితో వ్యవహరిస్తూ, కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. టిడిపి ఆవిర్భావం నుంచి కూడా ఇప్పటివరకు అవినీతికి దూరంగా ఉంటూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆయన గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని నరసింహ యాదవ్ హెచ్చరించారు.

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ : కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : ఎన్నికల కమిషన్ నిబంధల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపట్టామని జిల్లాలో కొత్తగా 26 పోలింగ్ కేంద్రాలకు, 2 విలీనంకు ప్రతిపాదనలు సిద్ధంచేసామని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి వివరించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్దేకరణ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబందనల మేరకు ఓటరకు పోలింగ్ కేంద్రాల దూరం 2 కిమీ మించరాదని, పోలింగ్ కేంద్రంలో 1400 ఓటర్లకు మించరాదని ఆదేశాలతో జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్దేకరణ చేపట్టామని, ప్రస్తుతం వున్న పోలింగ్ కేంద్రాల బిల్డింగ్ పేరులు మారి ఉన్నవాటిలో ప్రస్తుతమున్న భవనం పేరు సూచించడం ,వున్న భవనాలు పాడైవున్నా , 20 చదరపు మీటర్లకు తక్కువ ఉన్నవాటిని దగ్గరగా మార్చడం వంటివి చేపట్టి నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం మై ఇఆర్ ఓ లు వివరించారని సిదమైన ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ కు పంపిచడం జరుగుతుందని ఏదైనా సూచనలు వుంటే వ్రాతపూర్వకంగా అందిస్తే వెంటనే పరిశీలించడం జరుగుతుందని వివరించారు. ఇఆర్ ఓ లు , ఎ ఇ ఆర్ ఓ లు తప్పనిసరి మార్పులకు కారణం, పోలింగ్ కేంద్రాల దూరం 1400 ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు వుండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక కమిషనర్ హరిత, డిఆర్ఓ పెంచల కిషోర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్‌డిఓలు కనకనరసా రెడ్డి, చంద్రముని, రామారావు, కిరణ్ కుమార్, తహసిల్దార్లు, ఎన్నికల తహసిల్దార్ రమేష్ , ఇడిలు పాల్గొన్నారు.

శ్రీసిటీలో 'పోష్' చట్టంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం: పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ చట్టం అవగాహన సదస్సు శుక్రవారం శ్రీసిటీలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీసిటీ, మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ కొన్రాడ్-అడెనౌర్-స్టిఫ్టుంగ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించాయి, ఇందులో గుర్తింపు పొందిన పోష్ శిక్షకురాలు తిలగా పోర్చెల్వన్ స్పీకర్‌గా పాల్గొన్నారు. శ్రీసిటీ హెచ్ఆర్ ఏజీఎం వి.శివకుమార్ సదస్సులో పాల్గొన్న వారికి సాదర స్వాగతం పలికి, వక్తలను పరిచయం చేశారు. చెన్నైకు చెందిన ఎంఎంఏ ప్రతినిధి ఆర్.సతీష్ కుమార్ ఈ సదస్సు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, కార్యక్రమానికి వచ్చిన వారంతా పోష్ గురించి సమగ్రంగా తెలుసుకునేందుకు చురుకుగా పాల్గొనవలసిందిగా కోరారు. తిలగా కార్యక్రమ ముఖ్యఅంశాలను చెబుతూ, 2013 చట్టం ఆధారంగా విశాఖ వర్సెస్ రాజస్థాన్ ల్యాండ్‌మార్క్ తీర్పు ఫలితం ఎలా వచ్చిందో ఉదాహరణతో 'లైంగిక వేధింపు' అర్థాన్ని వివరించింది. కంపెనీలు మరియు ఉద్యోగులకు చట్టం యొక్క ఆవశ్యకతను ఆమె సవివరంగా విశదీకరించారు. వ్యక్తులు, సంస్థలపై లైంగిక వేధింపుల హానికర ప్రభావాన్ని వివరిస్తూ, సురక్షితమైన వాతావరణం యొక్క అవసరాన్ని ప్రస్తావించారు. పోష్ లో భాగమైన అంతర్గత ఫిర్యాదుల కమిటీల పాత్ర, ఫిర్యాదు దాఖలు విధానాలపై ఆమె చర్చించారు. కంపెనీలలో లైంగిక వేధింపులకు సంబంధించిన యదార్థ ఉదాహరణలను చెబుతూ, దానిని నిరోధించడంలో యాజమాన్యాల బాధ్యతలను గుర్తు చేశారు. అవగాహన పెంచుకోవడం, విధానాలను అమలు చేయడం, పటిష్టమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడంపై ఆమె సలహాలు, సూచనలు ఇచ్చారు. లైంగిక వేధింపులు ఎదురైనప్పుడు లేదా చూసినప్పుడు వారి హక్కులను కాపాడుకోవడంతో పాటు, తగిన రీతిలో ఎలా ప్రతిస్పందించాలా వివరించారు. ఇంకా చట్టంలోని కార్మికుల బాధ్యతలు, అర్హతలను ఈ సదస్సులో తెలియచేశారు. కార్యక్రమంపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ, మహిళా వేధింపుల పట్ల అవగాహన, వేధింపుల నుంచి ఎలా బయటపడాలో తెలుసుకోవడంతో పాటు సురక్షితమైన సమ్మిళిత పని వాతావరణాన్ని సృష్టించడంలో ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న ప్రతినిధులు చట్టంలోని వివిధ అంశాలకు సంబంధించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణలో వివిధ పరిశ్రమలకు చెందిన వందకు పైగా ఉద్యోగులు హాజరయ్యారు.

రెవిన్యూ సమస్యలపై వినతులు వెల్లువ

విశాలాంధ్ర -బాలాయపల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాయింట్ కలెక్టర్ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో అత్యధికంగా రెవెన్యూ సమస్యలు పై వినతులు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మన్నూరు గ్రామ సచివాలయ నిర్మాణానికి ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంటు స్వాహాకు గురైందని సిమెంట్ రికవరీ చేసి సచివాలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో జెసి సిమెంటు స్వాహా పై ఆరాతిస్తుండగా పక్కనే ఉన్న మరో వ్యక్తి మండలంలో పదివేలు సిమెంట్ బస్తాలు స్వాహా కి గురయ్యాయని తెలిపారు దీంతో నివ్వెరపోయిన ఆయన పంచాయతీరాజ్ ఎస్సీకి ఫోన్ చేసి విచారణ జరిపించాలని ఆదేశించారు అదే గ్రామంలో తాగునీటి పథకం మరమ్మతులకు సరఫరా చేసిన పైపులు స్వాహా చేశారని చరణ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీంతో విచారించి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు జయంపు కడగుంట గ్రామాలలో రద్దు చేసిన సిజెఎఫ్ భూములకు పట్టాలి ఇవ్వాలని ఆయా గ్రామాలను ప్రజలు కోరారు దీంతో చేసి మాట్లాడుతూ ఏమి చేయలేమని తెలిపారు కడకుంట గ్రామస్తులు స్థానికంగా ఓ వ్యక్తికి పట్టాలు ఎలా చేశారంటూలు చేశారు వాటిని రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జెసి పేర్కొన్నారు. జయంపు గ్రామం లో పి ఏ సి ఎస్ భవనానికి దాతలు ఇచ్చిన స్థలం ఆక్రమణకు గురైందని చర్యలు తీసుకోవాలని దాత గూడూరు భాస్కర్ రెడ్డి ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకొని నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి జయంపు సొసైటీ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి తాసిల్దార్ పి శ్రీనివాసులు ఎంపీడీవో రవీంద్రబాబు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కామ డివిజన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శుక్రవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయ బద్దంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసులు నాయక్, సివిల్ అడిషనల్ జూనియర్ జడ్జి కృష్ణప్రియ, సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వినాయక హోమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని భేరివారి మండపం వద్ద శుక్రవారం వినాయక హోమం వైభవంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈ హోమ పూజలు చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఈ హోమం జరిగింది. వందలాది భక్తులు ఈ హోమ పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హోమ నిర్వాహకులు కోరుకున్నారు. హోమం అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలి

- తెలుగు యువత రాష్ట్ర నేత హెచ్చరిక

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: వైకాపా ప్రభుత్వ పాలక మంత్రులు రోజా, అంబటి రాంబాబులు టీడీపీ నేతలను విమర్శించడంలో నోరు అదుపులో పెట్టుకోవాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ హెచ్చరించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆయన తెలుగు యువత రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ మంత్రుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు యువత నేతలు రాగాల ఆనంద్ గౌడ్, ఆర్.పి.శ్రీనివాస్, పవన్ చౌదరి, అన్నారెడ్డి వెంకట్ రెడ్డి, టి.శీను, మురళి, బుల్లెట్ శీను, నవీన్, అక్రమ్, రాఘవ తదితరులు పాల్గొన్నారు. కంకణాల రజనీకాంత్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న కాలంలో నేటి సీఎం జగన్ అవినీతి ట్రాన్సాక్షన్స్ కు హద్దు లేదన్నారు. తమ నేత చంద్రబాబు మచ్చలేని చంద్రుడని వైకాపా అవినీతి సామ్రాజ్యంలో నారా చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టడం బాధాకరమన్నారు. దీనిని ప్రశ్నించిన తమ నందమూరి బాలకృష్ణ, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లపై మంత్రులు రోజా, అంబటిలు మాటల దాడి చేయడం పట్ల నిప్పులు చెరిగారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో తమ బాలకృష్ణ పై మాటల దాడి చేయడాన్ని ఖండించారు. హిందూపురం నియోజకవర్గంలో కరోనా సమయంలో తమ బాలకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. రోజా, అంబటిలు వారి నియోజకవర్గాలకు ఏమి చేశారని ప్రశ్నించారు. రోజాకు డైమండ్ రాణి అని పేరు ఎవరు పెట్టారో గాని ఆ పేరును రోజా సార్థకత చేస్తున్నదన్నారు. అందరి సరదాలను తీర్చేస్తుందని టిడిపి పై విమర్శించిన రోజా మాట త్వరలో వైకాపాకు కచ్చితంగా తగులుతుందని జోష్యం చెప్పారు. తమ టిడిపి నేతల భవిష్యత్తు గురించి విమర్శించే రోజా, అంబటిలు రానున్న ఎన్నికలలో పరాజయం కానున్నారని తెలిపారు. ఎలాగో జీవనం కోసం అప్పుడు చిలక జోస్యం చెప్పుకోవడం ఖాయమన్నారు. ఎందుకంటే అవినీతి సామ్రాట్లైన వీరు జైలు జీవితం గడపనున్నారని హెచ్చరించారు.

రెండో రోజూ కొనసాగిన క్రీడా పోటీలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఎంపికలు రెండో రోజు శుక్రవారం ఉత్కంఠ భరితంగా సాగాయి. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల ఎంపికలు గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో శుక్రవారం రోజు కొనసాగాయి. కబడ్డీ, బాల్ బ్యాట్మింటన్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఈటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి క్రీడాకారులు వచ్చారని, కబడ్డీ, బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించామన్నారు. శనివారం మరికొన్ని క్రీడలు ఉంటాయని తెలిపారు. ఈ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణిస్తే రాష్ట్రస్థాయి పోటీలకి వెళ్తారని వెల్లడించారు.

నిపుణుల సూచనలు పాటించాలి

పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్ర - గూడూరు : గొర్రెల పెంపకం దారులు నిపుణుల సలహాలను పాటించి లాభాలు పొందాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఉమా మహేశ్వరి అన్నారు. శుక్రవారం గూడూరు సాధుపేట సెంటర్లో ఉన్న పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పాడి రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ జీవాలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. పాకలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే దగ్గరలో ఉన్న పశు వైద్యులను సంప్రదించాలన్నారు. వైద్య నిపుణుల సూచనలు, సలహాలను పాటిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఉప సంచాలకులు మృణాళిని మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరంలో వంద మందికి పైగా పాడి రైతులు హాజరై సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చారని, ఆయా సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. అనంతరం జీవాలు వ్యాధుల బారిన పడకుండా డాక్టర్స్ వెట్ ఫార్మా కంపెనీ మందులను ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ పరిధిలోని పశు వైద్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం నల్లగంగమ్మకు పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని వేడుకుంటూ శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేటలో వెలసిన నల్లగంగమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. నల్లగంగమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కంఠా రమేష్ ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి 108 కొబ్బరి కాయలు కొట్టారు. వైసీపీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుంచి చంద్రబాబుకు త్వరగా విముక్తి కలగాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, రంగినేని చెంచయ్యనాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, ప్రకాశ్ నాయుడు, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, యాదగిరి, ఆర్ముగం, రేణుకాదేవి, సుబ్బయ్య, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో తెలుగు మహిళల దీక్షలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని డిమాండు చేస్తూ శ్రీకాళహస్తిలో శుక్రవారం తెలుగు మహిళలు రిలే నిరాహార దీక్షలు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో ఈ దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరైన చంద్రబాబునాయుడుపై అక్రమంగా అవినీతి కేసు బనాయించి జైలుకు పంపడం చాలా బాధాకరమన్నారు. రాజమండ్రి కేంద్ర కారాగారంలో చంద్రబాబుకు తగిన రక్షణ లేదన్నారు. చంద్రబాబును చంపడానికి జగన్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వారు ఆరోపించారు. అందుకే చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. ఈ దీక్షల్లో తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష, మహిళా నేతలు అనిత, రేణుకాదేవి, కృష్ణవేణి, సుమతి,సుభాషిణి, రత్న, కుమారి, సుజాత, చంద్రకళ, సరోజమ్మ, రవణమ్మ. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులు అవగాహన

విశాలాంధ్ర - బాలాయపల్లి : పర్యావరణాన్ని రక్షించుకునేం దుకు ప్లాస్టిక్ ను నిషేధించాలని ప్లాస్టిక్ వలన మానవుల ఆరోగ్యానికి ముప్పు ఉందని ప్లాస్టిక్ నిషేధిస్తే మానవుల ఆరోగ్యం బాగుంటుంది అనే నినాదంతో ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల తృతీయ సంవత్సర విద్యార్థులు తాళ్లూరు జస్వంత్, ఉన్నం మురళి స్థానిక వరసిద్ధి వినాయక ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఫోర్త్ సెమ్ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో భాగంగా ఆదిశంకర కళాశాల హెచ్ఓడి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదిశంకర విద్యార్థులు తాళ్లూరు జస్వంత్ ఉన్నం మురళి చేత వరసిద్ధి వినాయక ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు అవగాహన కల్పించి వారి సందేహాలకు మంచి జవాబులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక స్కూల్ కరస్పాండెంట్ శంకరమ్మ స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా

విశాలాంధ్ర - వెంకటగిరి : డక్కిలి మండలం లింగసముద్రం గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా పత్రం: డక్కిలి మండలం లింగసముద్రం గ్రామపంచాయతీ నందు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నటు వంటి సంపతి ధనుంజయ గత ఎనిమిది నెలలుగా జీతం రాని కారణంగా తన ఉద్యోగానికి రాజీనామా చేస్తూ ఇంఛార్జి సెక్రెటరీకి మరియు ఇంఛార్జి మేడంకి రాజీనామా పత్రాలను సమర్పించారు.

తిరుచానూరులో సర్పంచ్ అన్నదానం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామ పంచాయతీ లోని ఆర్ కే కళ్యాణ మండపం వద్ద గల వినాయక స్వామి విగ్రహం దర్శించుకొని పూజ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం యోగిమల్లవరం పరమేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తిరుచానూరు వార్డు మెంబర్ లోకేష్ రెడ్డి, తిరుచానూరు ఎంపిటిసిలు సుబ్రహ్మణ్యం రెడ్డి కె.నరేష్ రెడ్డి, బ్రాహ్మణపట్టు ఎంపిటిసి బి.యోగనందరెడ్డి, తిరుచానూరు వార్డు మెంబర్లు మునేంద్ర రాయల్, చంద్రశేఖర్ ఆజాద్,ఆర్ ఆర్ యూత్, సి.ఎస్.ఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కావాలని పూజలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్ర బాబునాయుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని వేడుకుంటూ శుక్రవారం తొట్టంబేడు మండలం సింగమాలలో వెలసిన వీరభద్రస్వామికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరభద్రస్వామికి అభిషేకం నిర్వహించి చంద్రబాబు నాయుడు, వారి కుటుంబ సభ్యుల పేరుతో అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు, డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, సీనియర్ నాయకులు పెద్దసరి మంగారెడ్డి, రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ విజయకుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ చలపతి, ఎస్సీ సెల్ నాయకులు నెలబల్లి సునీల్ కుమార్, కొణతం గౌరిశంకర్ పార్లమెంట్ అధికారప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, ఐటీడీపీ మండల అధ్యక్షులు కాసరం బాలాజీ, వివేకనాయుడు, గంధం శీను, బీసీ సెల్ నాయకులు గుర్రప్ప, కమలనాథ్, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్, గోపి, శివ, లావణ్య, కుమార్, మురళీధరరెడ్డి, లెక్కల రమేష్ నాయుడు, శారదమ్మ, ముని. తదితరులు పాల్గొన్నారు.